పొంగులేటి డబ్బు మూడుకోట్లు పట్టివేత

- ఖమ్మం రూరల్ మండలంలోని ఓ ఇంట్లోసీజ్
- పొంగులేటి కుటుంబీకులదిగా అధికారుల నిర్ధారణ

ఖమ్మం రూరల్, నవంబర్ 27: ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబీకులు దాచిన రూ.3 కోట్ల నగదును పోలీస్, టాస్క్‌ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ సోమవారం పట్టుకున్నది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ సమీపంలో శ్రీరాంనగర్ కాలనీలోని ఓ ఇంట్లో పొంగులేటి కుటుంబీకులు నగదు దాచినట్టు సమాచారం మేరకు అధికారులు సోదాలు నిర్వహించేందుకు వచ్చారు. వీరి రాకను గమనించిన ఇద్దరు వ్యక్తులు ఇంటి గోడ దూకి పారిపోయారు. విషయం తెలుసుకున్న ఐటీ అధికారులు వచ్చి సోదా చేయగా మొత్తం రూ.3 కోట్ల నగదును గుర్తించారు. ఆ ఇంట్లో ఉన్న చుండు కరుణను అధికారులు విచారించారు. పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి, ఆయనకు చెందిన నిర్మాణ సంస్థ (రాఘవ కన్‌స్ట్రక్షన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) ప్రాజెక్ట్ మేనేజర్ జగ్గవరపు శ్రీకాంత్‌రెడ్డి కలిసి అక్టోబర్‌లోనే ఈ నగదును తమ ఇంట్లో ఉంచినట్టు ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై అభిమానంతోనే ఆ డబ్బును తమ ఇంట్లో ఉంచడానికి అంగీకరించినట్టు వెల్లడించారు. ఆ డబ్బును ఆదివారం అర్ధరాత్రి తీసుకెళ్లేందుకు ఓ ఇద్దరు వ్యక్తులు వచ్చారని, పోలీసులను చూసి తప్పించుకున్నారని ఆమె పేర్కొన్నారు. ఆ డబ్బుతోపాటు కాంగ్రెస్ పార్టీ టవల్స్, జెండాలను అధికారులు పరిశీలించారు. నగదును ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

ఖమ్మం రూరల్‌లోని శ్రీరాంనగర్‌లో గల ఓ ఇంట్లో అధికారులు స్వాధీనం చేసుకున్న నోట్ల కట్టలు

బీఆర్ఎస్ లక్ష్యంగా 'ఐ'టీ

- మొన్నసబితా..నేడురాజేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీ నేతల బంధువుల ఇండ్లలోనూ అధికారుల సోదాలు
- ఉత్తుత్తి ఫిర్యాదులతో హడావిడి

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ నేతలను ఇబ్బంది పెట్టేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ నేతల ఉత్తుత్తి ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని తనిఖీల పేరిట హడావిడి చేస్తున్నాయి. తాజాగా నారాయణపేటలో కాంగ్రెస్ నేతలతోపాటు బీజేపీ నేత డీకే అరుణ ఇచ్చిన సమాచారం మేరకు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి వర్గీయుల ఇండ్లలో సోమవారం తెల్లవారుజాము నుంచే తనిఖీలు చేపట్టారు. నారాయణపేటలో కాంగ్రెస్ అభ్యర్థిగా చిట్టెం పర్ణికరెడ్డి పోటీలో ఉన్నారు. ఆమె డీకే అరుణకు మేనకోడలు. ఐటీ అధికారులు జూన్ నుంచే బీఆర్ఎస్ నేతలను లక్ష్యంగా చేసుకొని దాడులు నిర్వహిస్తున్నారు. ఇటీవల మంత్రి సబితతోపాటు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గోపీనాథ్, జనార్దన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డితోపాటు వారి బంధువుల ఇండ్లు, కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ గెలవలేకనే బీఆర్ఎస్ నేతలపై ఐటీ దాడులు చేయిస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గుజరాత్‌లో పిడుగుపాటుకు 27 మంది మృతి

అహ్మదాబాద్, నవంబర్ 27: గుజరాత్‌లో అకాల వర్షాలు, పిడుగుపాటుల వల్ల 27 మంది మరణించారు. దౌడ్, భరూచ్, తాపి, అహ్మదాబాద్, అమ్రెల్లి, బనస్కాంత, బొతాద్, ఖేడా, మెహ్‌సానా, పంచ్‌మహల్, సబర్‌కాంత, సూరత్, సురేంద్రనగర్, దేవ భూమి ద్వారకాలో అధిక మరణాలు సంభవించాయని అధికారులు తెలిపారు.

అశ్వత్థామరెడ్డిది వీధినాటకం

మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్‌తో అశ్వత్థామరెడ్డికి సంబంధం లేదని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి స్పష్టం చేశారు. టీఎంయూ పేరుతో మరోసారి ఆర్టీసీ కార్మికులను మోసం చేయడానికి ఆయన ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్టు ఆయన చేసిన ప్రకటనకు యూనియన్‌తో సంబంధం లేదని తేల్చి చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకొని అశ్వత్థామరెడ్డి మరోసారి కార్మికులను మోసం చేయడానికి వీధినాటకాలకు దిగాడని విమర్శించారు. కార్మికులు, నాయకులు వాస్తవాన్ని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

కర్ణాటక సర్కారుపై ఈసీ సీరియస్

- కోడ్ ఉల్లంఘించి తెలంగాణలో ప్రకటనలా?
- నేటి సాయంత్రం 5లోగా వివరణ ఇవ్వండి
- పౌరసంబంధాల ఇన్‌చార్జి కార్యదర్శిపై ఎందుకు చర్య తీసుకోకూడదో సమాధానం ఇవ్వాలని ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఎన్నికల సంఘం ఆమోదం లేకుండా ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ప్రకటనలు ఇచ్చినందుకు కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నికల సంఘం సీరియస్ అయ్యింది. మంగళవారం సాయంత్రం 5 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఆ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ ఇన్‌చార్జి కార్యదర్శిపై ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ ఈ నెల 24 నుంచి 27 వరకు వరుసగా వివిధ పత్రికల్లో ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వ ప్రకటనలపై బీఆర్ఎస్, బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేశాయి. ఈ ఫిర్యాదులపై ఎన్నికల సంఘం సోమవారం స్పందించింది. ఇది ఎన్నికల నియామవళి ఉల్లంఘన కిందకి వస్తుందని స్పష్టం చేసింది. అక్టోబరు 9న దీనికి సంబంధించిన ఆదేశాలను అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు లేఖ ద్వారా చేరవేసినట్టు పేర్కొన్నది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంత వరకు తెలంగాణలో ప్రకటనలు జారీ చేయవద్దని కర్ణాటక ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ప్రకటనల కోసం కర్ణాటక ప్రభుత్వం తమ అనుమతి తీసుకోలేదని స్పష్టం చేసింది. ఎన్నికలు లేని రాష్ట్రాలు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ప్రకటనలు ఇవ్వాలనుకొంటే ముందుగా ఈసీ అనుమతి తీసుకోవాలని సూచించింది.

నేటి నుంచి వైన్స్ బంద్

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయనున్నారు. ఈ విషయంపై వైన్స్, బార్ల యజమానులకు కేంద్ర ఎన్నికల సంఘం ముందస్తు సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మద్యం దుకాణాల యజమానులను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ అప్రమత్తం చేసింది. ఎన్నికలను సజావుగా నిర్వహించే క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించకపోతే.. లైసెన్స్‌లు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

నాలుగు రోజులు వర్షాలు

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడుతున్నదని, దీంతో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. ముఖ్యంగా భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, రాజన్నసిరిసిల్ల, పెద్దపల్లి, జనగాం, జగిత్యాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది.

ఎన్టీపీసీలో 2.18 కోట్లు స్వాధీనం

- బీ పవర్ హౌస్ వద్ద 50 లక్షలు

జ్యోతినగర్, నవంబర్ 27: పెద్దపల్లి రామగుండం నియోజకవర్గంలో ఆదివారం రాత్రి ఎన్నికల సిబ్బంది నిర్వహించి తనిఖీల్లో భారీగా నగదు దొరికింది. ఎన్టీపీసీ కృష్ణానగర్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది రూ.2,18,90,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. సీ విజిల్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ ఎన్టీపీసీ కృష్ణానగర్‌లోని ఓ ఇంట్లో నిర్వహించిన తనిఖీల్లో ఈ మొత్తం లభించింది. ఎలాంటి ఆధారాలు లేనందున నగదును సీజ్ చేసినట్టు అధికారులు పేర్కొన్నారు. నగదుతోపాటు జాతీయ పార్టీకి చెందిన కరపత్రాలు లభించినట్టు వెల్లడించారు. అలాగే రామగుండం బీ పవర్‌హౌస్ వద్ద ఎఫ్ఎస్‌టీ బృందం చేపట్టిన వాహన తనిఖీల్లో రూ. 50 లక్షలు పట్టుకున్నట్టు తెలిపారు.



MASSIVE ENTERTAINER నేడే చూడండి
ఆదికేశవ
సంధ్య
35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
11.30,2.30,6.30,9.30
SVC సంగీత - ఆర్‌సిపురం
11.00,2.00PM
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
11.00,2.00,6.00,9.00
కోనార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,1.45,8.45,11.00
ఆర్.కె - బంజారాహిల్స్ 11.30,2.20,5.10,8.00,10.50
పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,1.50,4.40,7.30,10.20
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,2.20,5.10,8.00,10.50
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.45,11.40,2.30,5.20,8.10,11.00
గలేరియా - పంజాగుట్ట 10.50,2.20,5.10,8.00,10.50
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.30,2.00,4.50,7.40,10.30
పివిఆర్ - మూసారంబాగ్ 11.00,1.50,4.40,7.30,10.20
ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 10.50,1.40,4.30,7.20,10.10
ఐకాన్ - హైటెక్ సిటీ 10.45,2.40,5.30,8.20,11.10
ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.50,1.40,4.30,7.20,10.10
ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 11.10,2.00,4.50,7.40,10.30
మంజీర మాల్ - కూకట్‌పల్లి 11.30,2.15,5.00,7.45,10.30
CCPL - మల్కాజ్‌గిరి 11.30,2.15,5.00,7.45,10.30
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 11.30,2.15,5.00,7.45,10.30
మంత్రిమాల్ - అత్తాపూర్ 11.30,2.15,5.00,7.45,10.30
మధు - శాలిబండ 11.30,2.15,5.00,7.45,10.30
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.10,1.00,5.00,7.50,10.40
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.00,11.20,2.10,5.00,7.50,10.40
ఎం.పి.మాల్ - కాచిగూడ 10.10,1.00,5.00,7.50,10.40
పత్వవెక్టివ్ మాల్ - కవాడిగూడ 10.20,1.10,5.00,7.50,10.40
అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.20,2.10,5.00,7.40,10.30
మీరజ్ పివిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.50,1.40,4.30,7.20,10.10
మీరజ్ పివిమాస్ - ఐడిపిఎల్ 10.50,1.40,4.30,7.20,10.10
మీరజ్ పివిమాస్ - చందానగర్ 10.50,1.40,4.30,7.20,10.10
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.40,2.30,5.20,8.10,11.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.10,2.30,5.20,8.10,11.00
ఎఎంఆర్ - మౌలాలి 10.00,1.15,4.30,7.45,11.00
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.35,1.20,4.30,7.35,10.40
పివి స్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.35,7.30,10.35
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30,1.25,4.25,7.25,10.20
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,1.30,7.30,10.30
ఏషియన్‌రాధిక - కాప్రా 10.40,1.35,7.25,10.25
పివిస్టానెట్ - కొంపల్లి 10.40,1.35,4.35,7.30,10.35
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.30,2.15,4.50,7.40,10.30
పివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.40,10.30
ఎఎంబి పివిమాస్ - గచ్చిబౌలి 10.40,1.35,4.30,7.25,10.20
ఎఎఎ పివిమాస్ - అమీర్‌పేట్ 10.50,1.40,4.30,7.25,10.20
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.30
ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,1.30,4.00,8.00,10.55
జెపి ఎ/సి - చందానగర్ 10.30,1.25,4.25,7.25,10.20
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
ముల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
వెంకటరమణపద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
తాక్మాలి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.15
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకటాక్షం థియేటర్ ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
పంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్